ఏఐఎస్ఎఫ్ 3వ రోజు మహాసభల్లో నూతన సమితి ఎన్నిక

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలోని హొచిమిన్ భవన్‌లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నూతన సమితిని 37 మంది కౌన్సిల్ మెంబర్స్, 11 మంది ఆఫీస్ బేరర్స్, జిల్లా అధ్యక్షుడిగా కే శివశంకర్ ప్రధాన కార్యదర్శిగా గుజ్జుల వలరాజు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్య దర్శులు మాట్లాడుతూ ప్రభుత్వా లు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటా లకు సన్నద్ధం కావాలని, నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని , విద్య ను ప్రైవేటీ కరణ కార్పొరేటీకరణ కాషాయకరణ చేసి విద్యార్థుల మెదళ్లలో నింపుతున్న విష భావజాలానికి వ్యతిరేకంగా, సమాన విద్యా విధానం కై , అందరికీ విద్య, -2లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 19, నవంబరు 2024 | 8 పేజీలు

పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు

ఇళ్ళ స్థలాలు ఇచ్చే వరకు పోరాటం

ఇంటి నిర్మాణ వ్యయం రూ.5 లక్షలకు పెంచాలి

కబ్జాలకు పాల్పడుతున్న భూ మాఫియాను అరికట్టాలి

వార్డు సచివాలయాల వద్ద ఆందోళనలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ :
కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీ పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇచ్చే వరకు పోరాటం ఉధృతం చేస్తామని సోమవారం స్థానిక సచివాలయం వద్ద జరిగిన ఆందోళనలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వడం జరిగింది. ఆయా ఇళ్లస్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగ్యంకాని ప్రాంతాలలో కేటాయించడం జరిగింది. అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్లస్థలాలు చూపలేదు. ప్రభుత్వం ఇచ్చే 1 సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు)లు ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లింది. కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్లపట్టాలు యిచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలపట్ల సుముఖత చూపలేదు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం రూ.1,80,000/-లు మాత్రమే ప్రకటించారు. ఆ ఆర్థిక -2లో

రెడ్డయ్య మృతి సిపిఐకి తీరని లోటు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర -రాజంపేట: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ ఎఫ్) సిపిఐ సీనియర్ నాయ కులు రెడ్డయ్య మరణం చాలా బాధాకరమని ఆయన మృతికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వర య్య సోమవారం తన ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేశారు. విద్యార్థి ఉద్యమంలో నాకు సహచరుడుగా రాజంపేట ప్రాంతం నుండి అనేక విద్యారంగ సమస్యల పైన అలుపెరగని పోరాటాలు నిర్వహించి 1993లో మైదుకూరులో జరిగిన ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభల్లో కడప జిల్లా అధ్యక్షులుగా రెడ్డయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా నేను అనగా గుజ్జుల ఈశ్వరయ్య ఎన్నికై విద్యార్థుల సమస్యల పైన వీరోచిత పోరాటాలు నిర్వహించి 1995లో రాజంపేటలో జరిగిన మహాసభల లో ఏఐఎస్ఎఫ్ నుండి రెడ్డయ్య రిలీవ్ అయ్యి రాజంపేట భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఉద్యమంలో కీలకంగా వ్యవహరించి కార్మిక సంఘాలు యువజన సంఘాలు మహిళా సంఘాల ఏర్పాటు చేయ డంలో కీలక పాత్ర వహించారని, సామాన్య ప్రజలు, కార్మికులు యువకులు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పైన ప్రజా పోరాటాలు నిర్వహించారని అలాంటి కమ్యూనిస్టు పార్టీ నేతగా రాజకీయాలలో తనకంటూ కామ్రేడ్ అనే గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి రెడ్డయ్య అని అలాంటి వ్యక్తి కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై నేడు మరణించడం చాలా బాధాకరమని ఆయన మరణం రాజంపేట కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరని లోటు అని గుజ్జుల ఈశ్వరయ్య తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

వివేకా హత్య కేసులో కదలిక

- వివేకా మాజీ పీఏ కృష్ణారెడ్డి ఇంటికి పోలీసులు

- కేసు వివరాలను పున:సమీక్షించిన డీఎస్పీ

విశాలాంధ్ర-పులివెందుల: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కదలిక వచ్చింది. ఈ కేసులో వివేకా మాజీ పీఏ కృష్ణారెడ్డి ఇంటికి సోమవారం ఉదయం పోలీసులు వెళ్లారు. అక్కడ డీఎస్పీ మురళీనాయక్ ఆధ్వర్యంలో కేసు వివరాలను పున:సమీక్షించారు. 2019 మార్చి 15వ తేదీన పులివెందుల పట్టణంలోని స్వగృహం లో వివేకా దారుణ హత్యకు గురైన విసయం తెలిసిందే. ఈ పరిణామక్రమంలో వివేకా కుమార్తె తన తండ్రి హత్య కేసును సీబీఐకి అప్పగించాలన్న అభ్యర్థన మేరకు సుప్రీమ్‌కోర్టు అనుమతించింది. ఈ కేసును -4లో

మంచి ఆలోచనకు కార్యరూపమే 'అలింకో'

దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీలో కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర- జమ్మలమడుగు: ఒక మంచి ఆలోచనకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కార్యరూపమే అలింకో సంస్థ అని వైఎస్ఆర్ కడపజిల్లా శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సామాజిక్ అధికారిత షివిర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జమ్మలమడుగు నియోజకవర్గ కేంద్రంలోని నానుబాల ఎల్లప్ప ఫంక్షన్ హాలులో ఎడిఐపి ప్రత్యేక పథకం ద్వారా అలింకో సంస్థ సౌజన్యంతో నాణ్యమైన ఉపకరణాల పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జమ్మలమడుగు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ సి. ఆదినారాయణ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వర్చువల్ ద్వారా కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖా మంత్రి బి.ఎల్.వర్మ హాజరై ప్రసంగించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అవయవ లోపాలున్న దివ్యంగులకు కృత్రిమ అవయవ పరికరాలు, సహాయక ఉపకరణాలను అందించే బృహత్తర కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టిందన్నారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవతో జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ పరిధిలో 1,235 మంది దివ్యంగుల జీవితాల్లో వెలుగులు -3లో

మిట్స్‌లో ఏ ఐ అండ్ క్లౌడ్ కంప్యూటింగ్ పై వర్క్‌షాప్

విశాలాంధ్ర– మదనపల్లె: మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం వారు ఎంపవరింగ్ రియల్ టైం సొల్యూషన్ త్రు ఐ ఓ టి, ఏ ఐ అండ్ క్లౌడ్ కంప్యూటింగ్ పై వర్క్ షాప్ నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ. ప్రియదర్శిని, టీం లీడ్, సి.ఐ.సి ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మన టెక్నాలజీ లో ఐఓటి, ఏఐ అండ్ క్లౌడ్ కంప్యూటింగ్ రంగం లో పరిశోధనలు మరియు ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉన్నాయని అన్నారు. స్మార్ట్ సిటీలు, హెల్త్‌కేర్ మరియు ఇండస్ట్రియల్ ఆటోమేషన్‌తో సహా వివిధ డొమైన్‌లలో వినూత్న మరియు నిజ-సమయ పరిష్కారాలను అందించడానికి ఈ సాంకేతికతలు ఎలా ఏకీకృతం అవుతాయనే దానిపై సమగ్ర అవగాహనను అందించారు. విద్యార్థులు తాజా పరిశ్రమ పోకడలు మరియు అవకాశాలపై అవగాహన పెంచుకోవాలని, ముఖ్యంగా విలువైన సమాచారాన్ని ఎలా పొందాలనే విషయాన్నీ మరియు భవిష్యత్తు కెరీర్ మార్గాలను వివరించారు.ఐఓటీ, ఏ ఐ మరియు క్లౌడ్ కంప్యూటింగ్‌ల ఏకీకరణ పరిశ్రమలను విప్లవాత్మకంగా మారుస్తోంది అని, ఈ అభివృద్ధి చెందుతున్న సాంకేతిక దృశ్యం లో విద్యార్థులు ముందుకు సాగడం చాలా కీలకం అని అన్నారు. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. సుధాకర్ మరియు కో ఆర్డినేటర్ డాక్టర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యపూజ స్వామి కళ్యాణ మహోత్సవంలో సుగవాసి

విశాలాంధ్ర– సిద్ధవటం : కార్తీక మాసాల పురస్కరించు కొని మూడవ సోమవారం అంగరంగ వైభవంగా జరిగే నిత్య పూజ కోన శివపార్వతుల కళ్యాణ మహోత్సవ వేడుక కార్యక్రమం సందర్భంగా ముఖ్యఅతిథిగా రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ బాల సుబ్రహ్మణ్యం హాజరయ్యా రు. పూర్ణకుంభం, మేళ తాళాలు పూలమాలలతో ఘనంగా ఆహ్వానించిన ప్రధాన అర్చకులు స్థానిక నాయకులు స్వామివారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించి అనంతరం స్వామివారి కళ్యాణం లో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండలం టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు భక్తాదులు, ప్రజలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

.. ఇచ్చే వరకు పోరాటం

(మొదటి పేజీ తరువాయి) సహాయంతో పునాదులు కూడా పూర్తిచేయలేమని పేదలెవ్వరూ కూడా ఇంటి నిర్మాణంచేపట్టలేదు. వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలు, పట్టాలు నిరుపయోగంగా మారాయి. ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ముఖ్యమంత్రి గారు అదేవిధంగా హామీ ఇస్తూ, ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగింది. ఇంటి స్థలాల కేటాయింపుపట్ల చంద్రబాబు గారి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే. సిమెంటు, ఇసుక, ఇటుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా రూ. 5 లక్షలకు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలి. పేదల ఇళ్ల నిర్మాణానికి సిమెంట్, ఇసుక, ఇనుము, ఇటుక, కంకర ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలి. ఇళ్లస్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో, గ్రామాల్లో నివాసయోగ్యంగా, గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాల ను గుర్తించాలి. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటుచేసిన లే-అవుట్లను మార్పుచేసి పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలను కేటాయించాలి. రోడ్లు, విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలి అని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్.వెంకట శివ, గంగాసురేష్, మల్లికార్జున, శంకర్ నాయక్, భాగ్యలక్ష్మి, బ్రహ్మం, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లెను ఐటిహబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర– మదనపల్లె: సీఎం చంద్రబాబు నాయుడు సారధ్యం లో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో పయనిస్తోందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా పాలనలో ఐదేళ్లపాటు ఏపీ అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోయిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవంతో రాష్ట్రా న్ని చక్కదిద్దుతు న్నారని, అభివృద్ధికి బాటలు వేస్తున్నా రని కొనియాడారు. అదేవిధంగా ఆంధ్రుల జీవనాడి అయినా పోలవరాన్ని త్వరితగతిన పూర్తిచేసి రాయల సీమకు తాగు,సాగు నీరు అందించడమే లక్ష్యమన్నా రు. ఇక మదనపల్లి నియోజకవర్గం బెంగళూరు – చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కు దగ్గరగా ఉందని,దీనిని దృష్టిలో ఉంచుకొని ఐటీ హబ్ గా అభివృద్ధి చేసి యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకా శాలు కల్పించడానికి కార్యాచరణ చేపడుతున్నా మన్నారు. అదేవిధంగా మదనపల్లె అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాదెండ్ల విద్యాసాగర్, నాగూర్ వలి,షంషీర్, ఎస్.ఏ. మస్తాన్, ఎస్.ఎం రఫీ, రాటకొండ గుర్రప్ప నాయు డు, రామిశెట్టి నీలకంఠ,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,నవీన్ చౌదరి,పనికర్ రెడ్డి, జెవి రమణ, కలకడ వేణు గోపాల్, రాటకొండ మధుబాబు, రఘుపతి నాయుడు, నాదేళ్ల శివన్న,కమలా మర్రి కృష్ణ,బొమ్మిశెట్టి పురుషోత్తం,మోడెం సిద్ధప్ప,బీడం గురునాథ్ యాదవ్,యర్రబెల్లి వెంకట రమణారెడ్డి, మాకినేని చంద్రశేఖర్,చల్లా నరసింహులు, పెంచు పాడు స్వామి,జెసిబి మధుసూదన్ రెడ్డి,జెసిబి వేణు, బాబా,దుబ్బిగాళ్ల భాస్కర్,చుక్కా విజయ్ కుమార్, రెడ్డి రాయల్స్,పూల మురళి, మంజునాథ్,పులి మహ లక్ష్మి, హసీనా,జాఫర్షన్నీషా,జయచంద్ర,జీవి నాయుడు, రైస్ మిల్ శశి,నౌషాద్ బాషా,కంచర్ల మల్లికార్జున నాయుడు, విజయమ్మ, జెసిబి ఈశ్వర్ నాయుడు, మేడిపల్లి శంకర్ నాయుడు, నాగమణి, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర–కడప రూరల్ : గ్రామాలలో, పట్టణాలలో నివసిస్తున్న నిరుపేదలకు,ఇళ్ల స్థలాల కొరకు,ఇంటి నిర్మాణం కొరకు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో చింతకొమ్మదిన్నె సచివాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.సుబ్రహ్మణ్యం ఉప ప్రధాన కార్యదర్శి పగడపూల మల్లికార్జున లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పేదలకు, ఇళ్ల స్థలాలు లేక, స్థలాలు ఉన్న వాళ్ళు ఇల్లు నిర్మించుకోలేక, అనేక అవస్థలు పడుతున్నారని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నానిపాటి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శివ, భాష, కృష్ణ పెద్ద ఎత్తున అర్జీదారులు పాల్గొన్నారు. అదేవిధంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం,సిపిఐ ఆధ్వర్యంలో కడప రామరాజు పల్లె సచివాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేసి బాదుల్లా, నాయకులు సావంత్ సుధాకర్, మునయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, తిరుపాలు, రవి పెద్ద ఎత్తున అర్జీదారులు పాల్గొన్నారు.

ఆచరణాత్మక జ్ఞానం కోసమే పారిశ్రామిక సందర్శన

విశాలాంధ్ర–గాలివీడు: విద్యార్థుల్లో ఆచరణాత్మక జ్ఞానం పెంపొందించడం కోసం పారిశ్రామిక సందర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రధానోపాధ్యాయులు మోహిద్దీన్ పేర్కొన్నారు.సోమవారం మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు పారిశ్రామిక సందర్శన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా పీఎం శ్రీ స్కూల్ లో నిర్వహించిన ఒకేషనల్ కోర్సుల్లో పని అనుభవంలో భాగంగా తొమ్మిది,పది తరగతుల విద్యార్థులకు టైం సెంటర్ ఫర్ లర్నింగ్ లిమిటెడ్ కంపెనీ తరఫున పట్టణంలోని జీమార్ట్ సూపర్ మార్కెట్ ను విద్యార్థులు సందర్శించారు. ఈసందర్భంగా రిటైల్ రంగానికి సంబంధించిన పలు విషయాలను షాపు యజమానిని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వరయ్య, శివారెడ్డి,సుబ్బారాయుడు, నాగరాజు, శివానాయక్, పిడి గంగరాజు,ఒకేషనల్ కోఆర్డినేటర్ లు బారు శ్రీను, పైడి కార్తీక్,ఒకేషల్ ఉపాధ్యాయులు వెంకటేశ్వరి,ప్రదీప్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో అతిథి భోజనం

విశాలాంధ్ర –రాజంపేట: రాజంపేటలోని డిబిఎన్ పల్లి ప్రాథమిక పాఠశాల నందు నేడు విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలో పనిచేస్తు న్నటువంటి స్వర్ణలత విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజియన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతు గుంట రమేష్ నాయుడు, రిటైర్డ్ ఎంఈఓ నిర్మల విచ్చేసి విద్యార్థిని విద్యార్థులకు త్రిభుజం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు మీ ఇళ్లల్లో జరిగే శుభకార్యాలు లేదా మీ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, చంద్రారెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే అధికారుల్లో చలనం

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర–చెన్నూరు : సోమవారం ప్రచురితమైన "నీటి కుంటలను తలపిస్తున్న జాతీయ రహదారి" అన్న విశాలాంధ్రలో వచ్చిన కథనానికి స్పందన లభించింది. నేషనల్ హైవే అధికారులు స్పందించారు. కడప కర్నూలు జాతీయ రహదారిపై నిలిచి ఉన్న నీటిని కాలువలోకి పోయేందుకు తాత్కాలికంగా మట్టిని తీసి కాలువను ఏర్పాటు చేశారు. రోడ్డుపైనున్న మట్టిని రాళ్లు లాంటి వాటిని జెసిబితో పక్కకు తోశారు. నీళ్లను పోయేందుకు మార్గం చేసే పనులను చూసి ప్రజలు, హర్షం వ్యక్తం చేశారు.

..నూతన సమితి ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి) వైద్య, ఉపాధి హక్కులపై, యూనివర్సిటీ కేంద్రాల విద్యార్థులకు ఎస్సీ ఎస్టీ, బీసీ వసతి గృహాల సంక్షేమానికై ప్రధానంగా కడ ప లో ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై రాబోయే రోజుల్లో సమర శీల పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా ఆఫీస్ బేరర్స్ తేజ, పీటర్, లీలాకృష్ణ చంద్ర అరుణ్, చక్రిధర్, హేమ శంకర్, వెంకట్ రెడ్డి, శివశంకర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్

విశాలాంధ్ర – మైదుకూరు : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మైదుకూరు శాఖా గ్రంథాలయం నందు18 వ తేదీ సోమవారం మైదుకూరు హై స్కూల్ గర్ల్స్ హై స్కూల్ పిల్లలకు ఎస్సే రైటింగ్ డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది ఇందులో 45 మంది పిల్లలు పాల్గొన్నారు అని గ్రంథాలయ అధికారి శ్రీనివాస రావు తెలియజేశారు.

పేరు మార్పు

నాగబుజ్జమ్మ, భర్త నాగ పెద్దారెడ్డి, నివాసం: ఇంటి నెం. 5/89, కొలిమి వీధి, రాజంపేట మండలం, అన్నమయ్య జిల్లా. నాయొక్క పాస్‌పోర్టు లో నా పేరు తప్పుగా నమోదు కాబడినది. (పాస్‌పోర్టు నెం: V7581338) ఈ పాస్‌పోర్టులో ఫాతిమాబీ (తప్పుపేరు) గా ఉన్నది. నా అసలు పేరు నాగబుజ్జమ్మ (ఆధార్ కార్డు నెం: 612526346604) లో నాగబుజ్జమ్మ గా ఉన్నది (అసలుపేరు).

పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

బికేయంయు ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర-మదనపల్లె: ఆంధ్రప్రదేశ్ వ్యవసా య కార్మిక సంఘం బికెఎంయు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి లు పిలుపు మేరకు సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం చిన్న తిప్ప సముద్రం సచివాలయం వన్ , సచివాలయం టు, బి కే పల్లి సచివాలయాలలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మదనపల్లి నియోజకవర్గ సమితి అధ్యక్ష కార్యదర్శులు జి. చంద్రశేఖర్ మునికాటయ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప మాట్లాడుతూ గ్రామాలలో పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం, పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలాల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో పేదలకు గ్రామాలలో ఒకటిన్నర సెంటు పట్టణాలలో ఒక సెంటు చొప్పున కేటాయించడం జరిగిందని, ఇల్లు పట్టణాలకు సుదీర్ఘ ప్రాంతాలలో కేటాయిం చడం జరిగిందని, వాటి వలన పేదల అనేక ఇబ్బందులు గురికావడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అధికా రంలో ఉన్న తెలుగు దేశ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామన్నారని వాటిని ఐదు లక్షలకు పెంచాలని ఇల్లు నిర్మించుకోవడానికి ఇసుక, సిమెంటు, కమ్మి తదితర ముడి సరుకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్ర బాబునాయుడు పేదల సమస్యలు సహృదయంతో అర్థం చేసుకొని సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామకృష్ణ , నీలమ్మ ,నిర్మలమ్మ, కుమారి , మల్లికార్జున, పాపులమ్మ, వెంకటమ్మ , గోపాల్ ,రాజమ్మ పాల్గొన్నారు .

బద్వేలులో బికెఎంయు ఆందోళన

విశాలాంధ్ర - బద్వేలు : ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇళ్ల నిర్మాణం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తం గా గ్రామ వార్డు సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించి ఆందోళన కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం బద్వేలు మండల సమితి ఆధ్వర్యంలో బైనపల్లి గ్రామసచివాలయం వద్ద గ్రామీణ ప్రాంతాలలో ప్రతి పేదవాడికి మూడు సెంట్ల ఇంటి స్థలం రెండు ఎకరాలు సాగు భూమి ఇవ్వాలని ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం సచివాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమానికి రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మాన్యుయేల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు ఏరియా కార్యవర్గ సభ్యులు బాలు చేతి వృత్తిదారుల సంఘం నాయకులు నాగరాజు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుబ్బారెడ్డి మహిళా సంఘం నాయకులు విజయ కుమారి నాయకులు సుధాకర్ వెంకటేష్ బ్రహ్మయ్య రాజశేఖర్ ప్రభాకర్ ప్రసాద్ హరి కృప అంకమ్మ వెంకటలక్ష్మి ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో టాలెంట్ టెస్ట్ పోటీలు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పురస్క రించుకొని జమ్మల మడుగు ప్రభుత్వ శాఖ గ్రంథాలయం లో గ్రంథాలయ అధికారి జింకా చంద్రశేఖర్ మరియు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం విద్యార్థిని విద్యార్థులకు, టాలెంట్ టెస్ట్ పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించడ మైనది. దాదాపు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు 15 స్కూల్స్ ఇందులో పాల్గొన్నారు. మొత్తము 84 మంది విద్యార్థులు హాజరయ్యారు. మరియు గ్రంథాలయ పాఠకులు ఉపాధ్యాయులు 35 మంది హాజరయ్యారు గెలుపొందిన విజేతలకు, 20 వ తేదిన బుధవారం సాయంత్రం 4-00 గంటలకు బహుమతి ప్రధానం జరుపబడుతుందని గ్రంథాలయకారి జింకా చంద్రశేఖర్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, కుమార్ రెడ్డి,తిప్పబత్తి నరసిం హులు, బిడిసి నిర్వాహకులు ప్రమీల, పెద్ద సంజీవరెడ్డి గ్రామీణ గ్రంథాలయ సిబ్బంది ఇమామ్‌హుస్సేన్, లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.

రాయలసీమ నామకరణానికి 96 వసంతాలు పూర్తి: తులసిరెడ్డి

విశాలాంధ్ర- వేంపల్లి: రాయల సీమ నామకరణా నికి 96 సంవత్సరా లు పూర్తిచేసు కున్నట్లు ఏఐసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,96 సంవత్స రాల క్రితం 1928 నవంబర్ 18 న నంద్యాలలో స్వర్గీయ కోటి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఆంధ్ర మహాసభలో దత్త మండలం బదులు రాయలసీమ అని ఈ ప్రాంతానికి పేరు పెట్టారన్నారు. రాయలసీమ అనే పేరు ఆత్మ గౌరవానికి, ఆత్మాభిమానానికి, రాజసానికి ప్రతీక అని కొనియాడారు. ఈ ప్రాంతం లో వర్షపాతం తక్కువ కాబట్టి డొక్కల కరువు,గంజి కరువు లాంటి కరువులు వచ్చాయని, వెనుక బడ్డ ప్రాంతంగా తయారైందన్నారు. రాయల సీమ వెనుకబాటు తనాన్ని పోగొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుం దన్నారు. రాయలసీమలో వున్న ప్రభుత్వ కార్యాలయాలను వేరే చోటికి తరలించవద్దని,రాయలసీమకు అదనపు చేయూత నివ్వాలి అని తులసి రెడ్డి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కు విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశం లో డాక్టర్ సుబ్రమణ్యం, ఉత్తన్న,బద్రి, వెంకటేష్, బాలం సుబ్బరాయుడు, రవి, నాగరాజు పాల్గొన్నారు.

తపోవనం ఆశ్రమంపై ఆంక్షలు శోచనీయం

విశాలాంధ్ర-వేంపల్లి: పాపఘ్ని నదీ తీరానా వున్న శ్రీ ప్రేమానంద ఆశ్రమం తపోవనం పై గండిక్షేత్రం ఏసీ ఆంక్షలు విధించడం శోచనీయమని బిజెపి నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్రా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆశ్రమంనకు వచ్చే భక్తులతో కలసి నిరసన తెలిపి స్థానిక నాయకులతో కలసి ఏసీ వెంకట సుబ్బయ్యకు సోమవారం వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 29సంవత్సరాలనుండి శ్రీ ప్రేమానంద స్వాములవారు వారానికి 6రోజులు తపోనిష్ఠ ద్వారా ధ్యానం లో ఉంటూ ఒక్క సోమవారం మాత్రమే ఇక్కడికి వచ్చే భక్తులకు దర్శనం ఇచ్చి వారికి తన ఉపన్యాసాలతో హిందూ ధర్మ ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తున్నారని తెలిపారు ప్రతి సోమవారం 300మంది కి స్వామి వారు భక్తులకు అన్న వితరణ చేస్తున్నారని చెప్పారు. అలాంటి ఆశ్రమ సూచిక బోర్డును గండి దేవస్థానం అధికా రులు తొలగించడం దారుణమన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్యలను అధికారులు మానుకోవాలని హెచ్చ రించారు. దేవాలయాల ను, ఆశ్రమాలను కాపా డల్సిన అధికారులే ఇలా చేస్తే ఇక ఎవరికీ చెప్పు కోవాలని వారు ప్రశ్నించా రు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేత లక్ష్మి రెడ్డి గారు బిజెపి వాణిజ్య విభాగ అధ్యక్షుడు దొంతు సుమన్ గారు బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఎన్ సునీల్ కుమార్ బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ సోమ దశరథ రాయల్ రాజారెడ్డి టీసీ గంగిరెడ్డి ఉమామహేశ్వరి . బిజెపి నాయకులు హిందువు సంఘాలు ప్రేమానంద స్వామి భక్తులు పాల్గొన్నారు.

24న చిత్రావతి చిత్రలేఖన పోటీలు



విశాలాంధ్ర-పులివెందుల: ఈ నెల 24వ తేదీ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల (అహోబిలాపురం) లో చిత్రావతి చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు బాలోత్సవ కమిటీ జిల్లా అధ్యక్షులు గుర్రాల గోపాల్,కార్యదర్శి బి.లక్ష్మి రాజాలు తెలిపారు. స్థానిక గఫూర్ డ్రైవింగ్ స్కూల్లో సోమవారం ఆ మేరకు ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయటానికి అలాగే వారికి ఇతర కళల పట్ల ఆసక్తి పెంపొందించడానికి ఈ పోటీలు ఉపయోగపడతాయ న్నారు. చిత్రావతి చిత్రలేఖన పోటీలలో పులివెందుల నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన వచ్చున్నారు. 6,7తరగతుల విద్యార్థులకు మా కుటుంబం,బొమ్మ గీయటం పోటీలో మొదటి ద్వితీయ తృతీయ బహుమ తులు అలాగే మరో ఐదు మందికి కన్సోలేషన్ బహుమతులు అందజేస్తామన్నారు. అలాగే 8,9 మరియు 10 తరగతుల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ,బొమ్మ గీయటం ఈ విభాగంలో మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు ఇవ్వబడును. అలాగే ఐదు మందికి కన్సోలేషన్ బహుమతులు అందజేస్తా మన్నారు. మరిన్ని వివరాల కోసం 9573506118 9491367752, 7675063933 నంబర్లను సంప్రదించాల్సిందిగా వారు కోరారు.

డిసెంబర్ 15న ఛలో కడప

విశాలాంధ్ర-పులివెందుల: కడప మున్సిపల్ స్టేడియంలో డిసెంబర్ 15వ తేదీన సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభను విజయంతం చేయాలని జాతీయ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముఫ్తీ మాసూం సాహెబ్ సంస్థ జిల్లా అధ్యక్షులు హమీద్ హుస్సేన్, పులివెందుల సంస్థ అధ్యక్షులు మౌలానా అబ్దుల్లా లు పిలుపునిచ్చారు. పులివెందుల పట్టణంలో సోమవా రం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశం లో ముస్లిం నాయకులు నూరుల్లాహ్, బాబాఫకృద్దీన్, రఫీ,సర్వర్ వలి, గఫూర్,ముఫ్తీ కలిముల్లాహ్ మౌలా నా అబ్దురెహమాన్, మౌలానా అబ్దురహీమ్, హాఫీజ్ ఇస్మాయిల్, పలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియులో భక్త కనకదాస జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం దాన సాహితీ మహోన్నతుడు శ్రీ భక్త కనకదాస జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్ మాట్లాడు తూ కీర్తనల ద్వారా సమాజంలోని అసమానతల్ని రూపుమాపేందుకు కనకదాస కృషి చేశారన్నారు. వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. శేష మహేశ్వరమ్మ మాట్లాడుతూ సమాజంలో శాంతి సందేశాన్ని వ్యాప్తి చేసిన కనకదాస అసమాన్య కృషిని గుర్తు చేసుకుని కొనసాగించడం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ కె. శేష మహేశ్వర మ్మ, సి.ఎస్.ఈ విభాగాధిపతి డాక్టర్ జి.మురళి, సిబ్బంది, పాల్గొన్నారు.

...కార్యరూపమే అలింకో

(మొదటి పేజీ తరువాయి) నింపుతోంద న్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం, ఆలింకో సంస్థ ఔదార్యం, జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవతో ఈ బృహత్తర మహా కార్యంగా దిగ్విజయమైందన్నారు. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారిని కూడా గుర్తించి సహాయ ఉపకరణాలు అందజేస్తామన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారా యణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దివ్యంగులు ఏ ఒక్క రూ కూడా అసంతృప్తిగా జీవితం గడపకూడదనేదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. అదే ఆశయంతో ముందుకు సాగు తున్న రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వ సహకా రం, ఆలింకో సంస్థ ఔదార్యంతో దివ్యంగు లకు సరికొత్త జీవితాన్ని అందించేందుకు ముందుకు చర్యలు చేపట్టడం జరుగుతోం దన్నారు. కాగా అంతర్జాతీయ ప్రమాణాలతో సమానంగా అత్యాధునిక మౌలిక సదుపాయా లతో కూడిన ఆప్టిమైజ్ వర్క్‌ఫ్లోలు, అత్యంత నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్ తయారీ సౌకర్యా లతో అధిక నాణ్యత గల పరికరాలను అలి మ్కో సంస్థ ద్వారా అందివ్వడం జరుగు తుందన్నారు. ప్రభుత్వం కల్పించే ఈ సదవకాశం దివ్యంగుల పాలిట గొప్పవరం అన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క దివ్యం గులు కూడా సహాయ ఉపకరణాలు అందలేదు అనే మాట రాకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువ నాయకులు భూపేష్ రెడ్డి, ఆలింకో డిప్యూటీ జీఎం సంజయ్ సింగ్, కడప ఆర్డీవో ఏ. సాయిశ్రీ, డీఈవో మీనాక్షి, డిసేబుల్ శాఖ ఎడి కృష్ణ కిషోర్, సంక్షేమ అనుబంధ శాఖల అధికా రులు, బ్యాంకింగ్ తదితర అనుబంధ శాఖల అధికారులు, లబ్ధిదారులు హాజరయ్యారు.

శివాలయాలలో కార్తీక పూజలు

విశాలాంధ్ర - రామాపురం : మూడవ సోమవారం పవిత్ర కార్తీక మాసంలో శివాలయాలలో విశేష పూజలు అభిషేకాలు చేశారు మండలంలోని హసనాపురంలోనే గంగా భవాని సమేత మూల సంస్థానేశ్వర ఆలయం ఘాట్ రోడ్లో భవన శంకరలయం గువ్వల చెరువు గంగనేరు గోపిగుడుపల్లె నీలకంఠరావుపేట బండపల్లి మహావిష్ణువు రామాపురం. హరిహరాలయం లోఇతర గ్రామాలలో శివాలయాల్లో భక్తులు ప్రజలు ఆలయంలో పూజలు నిర్వహించారు.

పక్కా గృహాలకు దరఖాస్తు చేసుకోండి

హౌసింగ్ ఏఈ కే ఎన్ ఎం ప్రసాద్

విశాలాంధ్ర- రామాపురం: అర్హులైన లబ్ధిదారులు పీఎం ఏవై పక్కా గృహాలకు దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ ఏఈ కేఎన్ఎం ప్రసాద్ తెలిపారు. స్థానిక హౌసింగ్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని అర్హులైన లబ్ధిదారులు పీఎం ఏవై పక్కా గృహాలకు స్థానిక సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునేవారు భార్యాభర్తల ఆధార్ కార్డును. లబ్ధిదారుల అకౌంట్ నెంబరు కులము ఆదా యం తో గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాల న్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకే చిత్రలేఖన పోటీలు

విశాలాంధ్ర- అట్లూరు: అట్లూరు శాఖా గ్రంథాలయం నందు సోమవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల సందర్భంగా గ్రంథాల అధికారి సుధాకర్ ఆధ్వర్యం లో చిత్రలేఖనం, వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించడమైనది. చిత్రలేఖనం పోటీలు మూడు నాలుగు ఐదు తరగతులవారు 36 మంది పాల్గొన్నారు. వ్యాసరచన పోటీల్లో 6 ,7,8 తరగతుల వారు 56 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వక్తృత్వ పోటీలలో 9 ,10 తరగతుల వారు 9 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యా యుడు అశ్వర్థా రెడ్డి, శ్రీదేవి, తెలుగు పండిట్ గౌరీ శంకర్ , విద్యాసాగర్ పాల్గొన్నారు.

వివేకా హత్యకేసులో కదలిక

(మొదటి పేజీ తరువాయి) సీబీఐ అప్పటి అధికారి రామ్‌సింగ్ నేతృత్వంలో కొనసాగింది. ఇదిలావుండగా వివేకా మాజీ పీఏ వెంకటకృష్ణారెడ్డి తనపై ఒత్తిడి తీసు కొస్తున్నారంటూ వివేకా కుమార్తె సునీతారెడ్డి, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సీబీఐ విచారణా ధికారి రామ్ సింగ్ లపై పులివెందుల కోర్టులో ప్రైవేటుగా ఫిర్యాదు చేశా రు. అప్పటి సీఐ రాజు ఆధ్వర్యంలో కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కాగా రెండు రోజుల క్రితం తన తండ్రి హత్య కేసు విషయమై కడప ఎస్పీని సునీతారెడ్డి కలిశారు. పలు విషయాలపై చర్చించినట్లు తెలిసింది. ఈ క్రమంలో డీఎస్పీ మురళీనాయక్ ఆధ్వర్యం లో సీఐ పోలీ సుల సోమవారం కృష్ణారెడ్డి ఇంటికి వెళ్లి పలు విషయా లపై ఆరా తీసినట్లు తెలిసింది. అలాగే పలు ప్రశ్నలకు కృష్ణారెడ్డి నుంచి సమాధానం రాబట్టినట్లు తెలిసింది.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు పరిశీలన-డీఎస్పీ: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకుమాజీ మంత్రి

వివేకా హత్య కేసు వివరాలను పునఃసమీక్షించామని డీఎస్పీ మురళీ నాయక్ తెలిపారు. విచారణ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో కృష్ణారెడ్డి కోర్టులో ఫిర్యాదు చేసిన వివరాల మేరకు తాము విచారించామన్నారు. తాము అడిగిన ప్రశ్నలకు కృష్ణారెడ్డి సమాధానమిచ్చారని, విచారణకు కూడా సహకరించినట్లు ఆయన వెల్లడించారు.

వాస్తవాలను వివరించా.. పీఏ కృష్ణారెడ్డి : మాజీ

మంత్రి వివేకా హత్యకు సంబంధించి తాను వాస్తవాలను వివరించానని వివేకా పీఏ కృష్ణారెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను వివేకా కుమార్తె, అల్లుడు సునీతా, రాజశేఖర్‌రెడ్డిలతో పాటు సీబీఐ అధికారి రామ్‌సింగ్‌పై కోర్టులో ప్రైవేటు కంప్లయిం ట్ చేశారన్నారు. ఆ మేరకు తనను విచారించాలని పోలీసులు తెలపడంతో సోమవారం ఇంటి వద్దను ఉన్నానన్నారు. ఆ తర్వాత పోలీస్ అధికారులు అడిగి ప్రశ్నలకు కరెక్టు సమాధానం చెప్పానన్నారు. కేసు విషయంలో వాస్తవాలు తెలియజేశానని వెల్లడించారు.

ఆదర్శ గురువులకు వైవీయూ సత్కారం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వ విద్యాలయం ఆచార్యులు ఎల్ వీరాంజనేయరెడ్డి (మైక్రోబయాలజీ) ,ఎం. అనిత(ఎకనామిక్స్), విజయభారతి (కామర్స్), లను ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి, కులసచివులు ఆచార్య పి.పద్మ, ఘనంగా సత్కరించారు. వైవీయూలో జరిగిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతల అభినందన కార్యక్రమంలో వీసీ ఆచార్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ అవార్డు గ్రహీతలైన ఎల్వీ రెడ్డి దేశంలోని టాప్ 2 సైంటిస్టులలో ఒకరిని, డీఎస్టీ, ఫిస్ట్, యూజీసీ ప్రాజెక్టులు పొంది పరిశోధనల్లో ముందుకు వెళుతున్నారని అభినందించారు ప్రొఫెసర్ అనిత సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి కావడం చేత సహజంగానే పరిశోధన లో ముందున్నారన్నారు. తక్కువ వనరులను వినియోగించుకొని రాయలసీమ ప్రయోజనాల కోసం పరిశోధనలు చేస్తున్నారని అభినందించారు. ప్రొఫెసర్ విజయభారతి అకాడమిక్ గా, పరిశోధనలపరంగా కార్యక్రమాల పరంగా అభివృద్ధి పథంలో ముందున్నారని తెలిపారు. ఇక్కడే చదివి ప్రొఫెసర్గా బెస్ట్ టీచర్ పురస్కారం అందుకోవడం ప్రశంసనీయ మన్నారు. ప్రధాన ఆచార్యులు ఎస్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి పురస్కా రాలు అందుకొని పూర్తిగా నిలిచా రని తెలిపారు. ఇదే ఆదర్శంతో ముందుకెళ్లాలని సూచించారు. వచ్చే ఏడాది మరిన్ని అవార్డులు రావాలని ఆకాంక్షించారు కుల సచివులు ఆచార్యపుత్తా పద్మ మాట్లాడుతూ స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం మీకు లభించిన అద్భుత అవకాశం అని ప్రశంసించారు. పురస్కార గ్రహీతలు స్పందిస్తూ విశ్వవిద్యాలయ అధికారుల సహకారం ప్రోత్సాహకం వల్ల అవార్డులు అందుకోగలిగామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, విద్యామంత్రికి, ఉన్నత విద్యా మండలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు.

108 సిబ్బంది సమస్యలపై ఉద్యమం తప్పదు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : రాష్ట్రవ్యాప్తంగా 108 సిబ్బంది వారి డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోతే ఈనెల 25 నుండి ఉద్యమం తప్పదని 108 సిబ్బంది ఇచ్చిన సమ్మె నోటీసులు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర 108 కమిటీ నిర్ణయాన్ని బట్టి సమ్మెలకు వెళతామని అందులో భాగంగానే బ్రహ్మంగారిమఠం తాహశీల్దార్ కార్యాలయానికి, మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి సమ్మె నోటీసులను పంపించడం జరిగిందని మండల 108 ఉద్యోగులు వారి సిబ్బంది తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 108 ఎంప్లాయిమెంట్ డిమాండ్స్‌ను పరిష్కరించక పోతే పెద్ద ఎత్తున సమ్మె బాటకు వెళతామని వారి పెంపొం దించాలని పెండింగులో ఉన్న వేతనాలను చెల్లించాలని, ప్రతి సంవత్సరం ఇవ్వాల్సింది ఇంక్రిమెంట్లు అరియార్స్ ఈఎల్ డబ్బులు గత నాలుగు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదని వాటిని వెంటనే ఇవ్వాలన్నారు. ప్రస్తుతం చేస్తున్న 12 గంటలు పని రద్దు చేసి ఎనిమిది గంటలు పనిని అమలు చేయాలని, జిల్లాలో ట్రాన్స్‌ఫ ర్స్ అయిన వారికి చనిపోయిన ఎంప్లాయీస్‌కి 20 లక్షల రూపాయలు భీమ కల్పించా లని, ఉద్యోగులకే చెందిన పిఎఫ్ అమౌంటు యాజమాన్య వాటా కూడా ఉద్యోగాల దగ్గర నుండి కట్ చేస్తున్నారని దాన్ని యాజమాన్యం నుండి వసూలు చేయాలని, తెలుగుదేశం గవర్నమెంట్ జీవో ఎమ్మెస్ నెంబర్ 49 ద్వారా నెల నెల 4000 ఇచ్చేవారని గత గవర్నమెంట్ రద్దు చేసిందని దానిని తిరిగి మళ్లీ ఈ పునరుద్ధరించి నెల నెలకు రూ.8,000 ఇవ్వాలని పక్క రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన విధంగానే ప్రైవేట్ ఉద్యోగ వాటాలు ఇవ్వాలన్నారు. ప్రస్తుతం ఈ డిమాండ్స్‌ను ప్రభుత్వం అంగీకరించకపోతే సమ్మెబాట తప్పదని వారు తెలిపారు.

భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజక వర్గంలో శైవక్షేత్రాలు భక్తులో పోటెత్తాయి. మూడో కార్తీక సోమవారం పురస్కరించుకుని శైవక్షేత్రాలకు వెళ్లి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శివాలయాలు దేదీప్యమానంగా ప్రకాశించాయి. పట్టణంలో శివుడి ఊరేగింపు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. దీపకాంతులతో మహిళలు , చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ క్రమంలో పులివెందుల నియోజకవర్గ పరిధిలోని శివాలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పులివెందుల పట్టణ పరిధిలోని మిట్ట మల్లేశ్వరాలయం, మండల పరిధిలోని పంచలింగాలకోన, గుండాల కోన, కనంపల్లి సమీపంలోని శ్రీ సిద్ధ లింగేశ్వర స్వామి ఆలయం, అలాగే లింగాల మండలం లోని వనంబావి శివాలయం, పార్నపల్లె సమీపంలోని కోన మల్లేశ్వర స్వామి ఆలయం, వేముల మండల పరిధిలోని నల్లచెరువు పల్లె సమీపంలో మోహనగిరిపై వెలసిన భైరవ క్షేత్రం, చక్రాయ పేట మండలం గండి క్షేత్రంలో వెలసిన శివాలయం, సింహాద్రిపురం మండలం రావులకొలను పంచాయితీ పరిధిలోని భానుకోట సోమేశ్వరాలయం, తొండూరు మండల పరిధిలోని కన్యకల చెలిమి, దేవరకోన, వేంపల్లి పంచాయితీ పరిధిలోని గవి మల్లేశ్వర స్వామి ఆలయాలు వెలుగులు నింపుకున్నాయి.. పరమేశ్వరుడు భక్తుల కోర్కెలను సిద్ధింపజేయాలని ఆశిద్దాం.

నిబంధనల మేరకు విధులు

విశాలాంధ్ర కథనంపై కమీషనర్ శేషఫణి వివరణ



విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రజా పనులపై కాలయా పన అనే శీర్షికన ఈ నెల 15వ తేదీన విశాలాంధ్ర దినపత్రిక లో ప్రచురితమైన కథనంపై ఎర్రగుంట్ల పుర పాలిక కమీషనర్ శేషఫణి స్పందించారు. ప్రజా పనులపై ఎటువంటి కాలయాపన చేయడం లేదని ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు విధులు నిర్వహిస్తున్నామని వివరణ ఇచ్చారు. కార్యాలయంలో విధులు నిర్వహించే అధికారులు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లినప్పుడు మాత్రమే వారి బాధ్యతలను మరొకరికి అప్పగించడం జరుగుతుందన్నా రు. మేనేజర్ టైఫాయిడ్ జ్వరం కారణంగా నాలుగు రోజులు మాత్రమే సాధారణ సెలవు పెట్టిన నేపథ్యంలో సదరు పనులు ఇంకొకరికి అప్పగించలేకపోయామని విశాలాంధ్ర దినపత్రిక జిల్లా ఎడిటోరియల్ మేనేజర్, జిల్లా కలెక్టర్‌కు తెలియజేస్తూ కమీషనర్ శేషఫణి వివరణ పత్రం పంపారు.

నీటి సమస్యపై డీఎల్‌పీఓ పరిశీలన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని తుమ్మలపల్లె గ్రామాన్ని సోమవారం జమ్మలమడుగు డీఎల్‌పీఓ తిమ్మక్క సందర్శించారు. గ్రామస్తుల నుండి నీటి సమస్యపై ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఆమె ఇక్కడికి వచ్చారు. అయితే అంతకు ముందే ఇక్కడి అధికారులు సమస్యను పరిష్కరించడంతో ఆమె కొద్దిసేపు గ్రామ సచివాలయంలో అధికారులతో మాట్లాడా రు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ రం తుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, ఎన్డీఏ కూటమి నాయకులు గంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆమె మండల పరిధిలోని హనుమనగుత్తి గ్రామంలో నీటి సరఫరాకు ఉద్దేశించిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఆయా గ్రామాలలో ఆమె నీటి సమస్యపై ఆరా తీశారు. ఏ ఒక్క గ్రామంలో కూడా నీటి సమస్య ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు.

పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చేవరకు పోరాటం

విశాలాంధ్ర- గోపవరం: పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చే వరకు పోరు ఆగదని గత ఎన్నికల సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నిరుపేదలకు గ్రామా లలో 3 సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తానని ఇచ్చిన హామీని నిలబె ట్టుకోవాలని గోపవరం సిపిఐ మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య అన్నారు. సోమవారం గోపవరం మండలంలోని సండ్రపల్లి, రచయపేట, బేతాయపల్లి, వల్లేల వారి పల్లి సచివాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలు ముగించుకుని నిరుపేదల నుంచి నివాస స్థలాల కోసం అర్జీలను ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్ర మంలో బి కే యం యు నాయకులు ఓబులేసు, డిహెచ్ పి ఎస్ నాయకులు నరసింహులు, మహిళా నాయకురాలు లక్ష్మమ్మ దీన ఓబులేసు, పాల్గొన్నారు.

పాఠశాలల పనివేళలు పెంచడం సరికాదు: ఎస్టీయు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పనివేళలు మార్చాలనే ప్రభుత్వ నిర్ణయం సరికాదని ఉపాధ్యాయులకు ఇది ఆమోదయోగ్యమైనది కాదని ఎస్.టి.యు కడప జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ బాషా, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్‌రెడ్డిలు పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా పాఠశాలల పనివేళల్లో మార్పులు చేస్తున్నారని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులను అప్పగించకుండా ఉదయం 9:00 నుండి సాయంత్రం 4:00 మధ్య సమయం అంతా కేవలం బోధనకు మాత్రం పరిమితం చేయాలని ఉపాధ్యాయ సంఘాలు ఒకవైపు డిమాండ్ చేస్తుంటే పాఠశాలల పనివేళలు సాయంత్రం 5 గంటల వరకు పెంచడం సహేతుకం కాదని ఆయన అభిప్రాయ పడ్డారు.

రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే 'ఆది'కి వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : చాగలమర్రి-రాయచోటి జాతీయ రహదారి నిర్మాణానికి భూములు కోల్పోవు రైతులకు పరిహారం విషయంలో న్యాయం చేయాలని స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి సమక్షంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఆర్డీఓ సాయిశ్రీకి సోమవారం ఎర్రగుంట్లకు చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం అందించే పరిహారం రైతుల సమ్మతి మేరకు ఉండేలా చూడాలని కోరారు. అలాగే ఎర్రగుంట్ల నుండి ఎర్రగుడిపాడు వెళ్లే రస్తాను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆర్.నాగరాజు, కత్తి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

19నుండి 29 వరకు సచివాలయంలో ఆధార్ కేంద్రం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఆధార్ రూపంగా ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికారులు ఆదేశాలతో మండల అధికారి వెంగముని రెడ్డి పర్యవేక్షణలో ఈ నెల 19, 29వతేదీ వరకు 8 గ్రామ పంచాయతీలలో సచివాలయంలో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఆధార్ తప్పులను సరి చేసేందుకు ప్రధానోపాధ్యా యులు ఆధార్ కార్డులు మార్పులపై నిర్ణయించడం జరుగుతుందని అందులో భాగంగానే తల్లిదండ్రుల విద్యార్థుల పేర్లతో తప్పుడు నమోదైన వాటిపై సడలింపు జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో సచివాలయంలో ఆధార్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అందులో భాగంగానే సచివాలయం-1లో ప్రత్యేక ఆధార్ క్యాంపును నియమించడం జరిగిందని, మండల ప్రజాపరిషత్ కార్యాలయ విస్తరణ అధికారి ఈవోపీఆర్డి కుమార రంగయ్య, ఏవో మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు



విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక మనీషా విద్యానికేతన్ పాఠశాలలో గ్రంథాలయ అధికారి ఉదయ్ కుమార్ సోమవారం విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పోటీలలో మొత్తం 40 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ప్రతీ ఒక్క విద్యార్థి పుస్తక పఠనం అలవాటు చేసుకొని, గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలన్నారు. మనీషా స్కూల్ కరెస్పాండెంట్ చైతన్య రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయం విద్యార్థులకు వరం లాంటిదని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే గ్రంథాల యాన్ని ఉపయోగించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ చైతన్య రెడ్డి, డైరెక్టర్ షైనీ, పాల్గొన్నారు.

కార్పొరేషన్ డైరెక్టర్‌గా మల్లేష్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-చెన్నూరు : రాష్ట్రంలో కార్పొరేషన్ చైర్మన్లను నియ మించి వారంతా ప్రమాణస్వీకారం చేశారు. మాదిగ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉండవల్లి శ్రీదేవి, చైర్మన్‌తో పాటు సభ్యులు కూడా ప్రమాణస్వీకారం చేశారు. కమలాపురం నియోజకవర్గానికి చెందిన గన్నెపాటి మల్లేష్ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా సోమవారం విజయవాడలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం మల్లేష్ మాట్లాడుతూ మాదిగల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని డప్పు కళాకారులకు చేయూతనందించే విషయంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పింఛన్లు తదితర పనులను దగ్గరుండి చేస్తానని తెలిపారు. అలాగే మా నాయకుడైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహా రెడ్డికి మా యువకిశోరం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్యరెడ్డికి ,సీఎం చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఫిర్యాదులపై తక్షణం స్పందించి సమస్యల పరిష్కరించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజా సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సకాలంలో చర్యలు చేపట్టాలని కమిషనర్ ఎన్ మనోజ్ రెడ్డి అధికారులను ఆదేశించారు సోమవారం ప్రజా సమస్యల పరిష్కరించి ప్రజా సమస్యల పరిష్కార వేదికను కడప నగరపాలక సంస్థ వీడియో కాన్ఫరెన్స్ సాల నందు శాఖధిపతులు మరియు నగర పాలక అధికారులతో కలిసి నిర్వహించారు. ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరణలో మొత్తం 28 అర్జీలు వచ్చినవి. వచ్చినటువంటి అర్జీలను కూడా సకాలంలో పరిష్కరించి విధంగా చర్యలు తీసు కోవాలని విభాగాల వారీగా వచ్చినటువంటి అర్జీలను శాఖధిపతులు వాటికి కేటాయిం చిన సమయంలో గా పరిష్కరించి విధంగా చర్యలు తీసుకోవాల్సిం దిగా అధికారులు ఆదేశించారు. అర్జీల పరిష్కరణ నందు అధికారులు ఆ యొక్క స్థలానికి వెళ్లి పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటూ ఆ యొక్క సమస్యలను పరిష్కరించి విధంగా చర్యలు తీసుకోవాల్సిం దిగా నగర పాలక అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం , డిప్యూటీ కమిషనర్ రాంబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణస్వామి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ , మునిరత్నం, అధికారులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సహకారంతోనే పిల్లల భవిష్యత్తు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : తల్లిదండ్రులు పిల్లల పట్ల మంచి సత్ప్రవర్తన కలిగి ఉన్నప్పుడే పిల్లల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి 10వ తరగతి పాఠ్యాంశాలు పూర్తి చేశామని పిల్లలను ఇంటివద్ద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాగా చదివించాలన్నారు. మార్చిలో జరగబోవు పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు తల్లిదండ్రులు పిల్లల పట్ల బాధ్యత తీసుకోవాలన్నారు. గతంలో 10వ తరగతిచ ఇంటర్మీడియట్‌లో మంచి ఫలితాలు సాధించామని ఈ ఏడాది కూడా మార్చిలో పదిలో మంచి ఫలితాలు సాధించి త్రిబుల్ ఐటికి ఎంపిక కావాలని దీనికి తల్లిదండ్రులు పూర్తిగా బాధ్యత తీసుకొని పిల్లలను బాగా చదివించాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ యనమల మని విశ్వనాథ్ బైపిసి, వైఎస్ ప్రిన్సిపాల్ రాజుకుమార్, సుజాతమ్మ, శ్రీకాళ సుజాతమ్మ, సుమియ, విజయ కుమారి, శ్రీనివాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని అన్నమయ్య డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు.పుల్లంపేట మండలం అనంతసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని పుల్లారెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించబడిన శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయం నందు సోమవారం జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రోజూ ఉదయం సాయంత్రం భక్తిశ్రద్దలతో పూజా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆలయ నిర్మాణం ప్రశాంత వాతావరణంలో అద్భుతంగా నిర్మించారని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఆలయ నిర్వాహకులను అభినందించారు.ఆలయ కమిటీ వారు,గ్రామ ప్రజలు, కూటమి నాయకులు ముక్కా వరలక్ష్మి ని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేసి భక్తి చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి, మహెంధర్ రెడ్డి, పివిస్ వేణు తదితరులు పాల్గొన్నారు.

తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తాడు

విశాలాంధ్ర - ఖాజీపేట : ఖాజీపేట మండల కేంద్రంలోని సాహిత్య డిగ్రీ పీజీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని సోమవారం శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తాదని ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంజీవరెడ్డి, డైరెక్టర్ సాయిరాంరెడ్డి మాట్లాడుతూ మనం ఇచ్చే రక్త దానం వల్ల రిమ్స్ లో ఆపదలో ఉన్న అనేకమంది రోగులకు గర్భవతుల, ఆపరేషన్లకు రక్తం తక్కువ ఉన్నవారికి, ఆక్సిడెంట్ అయినవారికి రక్తం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆ రక్తం మనం ఇవ్వడం ద్వారా వారికి మళ్లీ పునర్జన్మ ఇచ్చినవారమౌతామని తెలిపారు.

పేదలకు ఇళ్ళ స్థలాలివ్వాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి మూడు ఎకరాల సాగు భూమి, మూడు సెంట్లు ఇంటి స్థలం, ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ,బికేఎంయు సిపిఐ నాయకులు చెన్నయ్య, షాహిదా, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సఫా, పేరయ్య, మహమ్మద్ రఫీ, ఓబులేసు, బెల్లం భాష, వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, అర్జీదారులు పేదలు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మారుమోగిన శైవ క్షేత్రాలు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : కార్తీక సోమవారం పురస్కరించుకొని ఒంటిమిట్ట మండలంలో శైవక్షేత్రాలు శివనామస్మరణ తో మారుమోగాయి కొత్త మాధవరం సమీపంలోని ముకుంద ఆశ్రమంలోని శివాలయంలో ఒంటిమిట్ట చెరువు కట్ట శివాలయంలో మండలంలోని పలు శివాలయాల్లో భక్తులతో కిటకిట లాడాయి.తల స్థానాలు ఆచరించి భక్తులు శివాలయాల కు వెళ్లి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. కార్తీక దీపాలను శోభయమానం గా వెలిగించారు టెంకాయ ఆకు ఒక కర్పూరం స్వామివారికి సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ గావించారు.

హీరో రాంచరణ్‌కు స్వాగతం పలికిన అభిమానులు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: సినీ హీరో రామ్ చరణ్ కు కడప ఎయిర్పోర్ట్ నుండి అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ విజయ దుర్గా దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్. రామ్ చరణ్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆల నిర్వాహకులు దుర్గాప్రసాద్.. రామ్ చరణ్లో చూడడానికి పెద్ద ఎత్తున ఆలయ ప్రాంగణానికి చేరుకున్న అభిమానులు. అక్కడనుండి కడప పెద్ద దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు.

ఆరోగ్య సమస్యపై అవగాహన

విశాలాంధ్ర-కడప : జిల్లా బాల భవిత కేంద్రం నందు వరల్డ్ ప్రీ మెచ్యూరిటీ డే సందర్భంగా తక్కువ బరువు గల నవజాత శిశువు నెలలు నిండకముందే పుట్టిన శిశువులకు (ఆర్.ఓ.పి) రెటినోపతి ఆఫ్ ప్రీ మెచ్యూరిటీ మరియు ఇతర ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఆర్.బి.ఎస్.కే మరియు పుష్పగిరి ఐ హాస్పిటల్ కడప వారు సంయుక్తంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్ర మంలో డాక్టర్ వంశీధర్ హెచ్.ఓ.డి పీడియాట్రిక్ రిమ్స్, కడప ఆర్.ఓ.పి యొక్క ప్రాముఖ్యత గురించి మరియు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పి.ఓ - ఆర్.బి.ఎస్.కే డాక్టర్ ఎస్. రమేష్ మాట్లాడుతూ డి.ఈ.ఐ.సి లో సేవలను అక్కడ నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరములను అందరూ సద్వినియోగం చేసుకోమని కోరారు. తమ పిల్లలకు అవసరమైన చికిత్స తీసుకున్నట్లయితే పిల్లలకు బంగారు భవిష్యత్తు ఇచ్చిన వారము అవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథి డాక్టర్ కె.రాఘవేంద్ర రెటినో సర్జన్ పుష్పగిరి ఐ హాస్పిటల్, డాక్టర్ వెంకటయ్య అసిస్టెంట్ ప్రొఫెసర్ అప్తమాలజీ రిమ్స్, సూర్య ప్రకాష్ మేనేజర్ పుష్పగిరి ఐ హాస్పిటల్, నవీన్ కుమార్ మేనేజర్ ఆర్.బి.ఎస్.కే/ డి.ఈ.ఐ.సి కడప మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

విశాలాంధ్ర-కడప : జిల్లాలో ప్రజలు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసు కోవాలని జిల్లా అదనపు ఎస్.పి(అడ్మిన్) కె. ప్రకాష్ బాబు పోలీసు అధికా రులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో అదనపు ఎస్.పి(అడ్మిన్) కె. ప్రకాష్ బాబు ఫిర్యాదు దారులతో స్వయంగా ముఖా ముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయం లో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికా రులను ఆదేశించారు.

దృష్టి లోప సమస్యలను నిర్మూలించడమే ధ్యేయం

లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి

విశాలాంధ్ర – మదనపల్లి :దృష్టి లోప సమస్యలను నిర్మూలించడమే ధ్యేయమని లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి అన్నారు. ఇందులో భాగంగా మదనపల్లి లయన్స్ కంటి ఆసుపత్రిలో సోమవారం 28 ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ దృష్టి లోప సమస్యలను నిర్మూలించడమే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ ఉద్దేశం నెరవేర్చే దిశలో భాగంగా క్రమంగా కంటి పరీక్ష శిబిరాలు, శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దృష్టి లోపాలతో అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని, వారిని గుర్తించి మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. అనంతరం గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ పర్మినెంట్ ప్రాజెక్టులో భాగంగా ఉచిత కంటి శిబిరాలు, ఆపరేషన్లు కొనసాగుతూనే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పిఆర్ఓ గౌతమ్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తాం

వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

విశాలాంధ్ర– మదనపల్లి :కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ప్రజలలో మమేకమవుతూ, వారికి అండగా ఉంటామని వైయస్ఆర్‌సిపి నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా సోమవారం జగన్ కాలనీలో వైసిపి నాయకులు రఫీ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు.అనంతరం నోముల పండుగను పురస్కరించుకొని చిప్పిలి మల్లికార్జున రెడ్డి ఆహ్వానం మేరకు కార్తీక పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికి, శాలువలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు, కూటమి ప్రభుత్వ పాలన వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలను చేరువ చేయాలని పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేయడానికి తామంతా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. నియోజకవర్గంలో ఏకార్యకర్త అధైర్యపడొద్దని,ప్రతి కార్యకర్తకు తాము అండగా వుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె మున్సిపల్ కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్, జెసిఎస్ కన్వీనర్ అనంత మునిశేఖర్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన

విశాలాంధ్ర–సుండుపల్లె :మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు,ముఖ్యంగా విద్యార్థులు యువత చెడు వ్యసనాలు గంజాయి, పొగాకు గుట్కాహన్స్, వంటి దుర అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. వీటి వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఎంతోమందికి క్యాన్సర్ వంటి మహమ్మారికి బారిన పడకుండా ఉండాలంటే ఇలాంటి వేసనాలకు దూరంగా ఉండాలన్నారు,అలాగే అమ్మాయిలు చిన్నపిల్లలు చైల్డ్ మ్యారేజ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదవాలని బాగా చదివి పాఠశాలకు మన గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయన్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌కు లక్ష వితరణ

విశాలాంధ్ర–జమ్మలమడుగు : ముఖ్యమంత్రి సహాయ నిధికి బాలాజీ హైస్కూల్ డైరెక్టర్ బైరెడ్డి రవీంద్రా రెడ్డి లక్ష రూపాయల చెక్‌ను కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కు అందజేశారు. సోమవారం స్థానిక ముద్దనూరు రోడ్డులోని నానుబాల ఫంక్షన్ హాల్‌లో దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే, ఆదినారాయణ రెడ్డి, డిఇఓ మీనాక్షి ఆధ్వర్యంలో బాలాజీ హైస్కూల్ విద్యార్థులతో కలిసి చెక్‌ను ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో విజయవాడలో వరదలు సంభవించ డంతో వారికి పాఠశాల వంతు సహకారంగా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో ప్రసాద్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

గజిట్లో 600 పేర్లు చేర్చాలి - ఎమ్మెల్సీ పి.ఆర్

విశాలాంధ్ర – జమ్మలమడుగు : కొండాపురం మండలంలోని గండికోట ప్రాజెక్ట్ పరిధిలోని 14 గ్రామాల ముంపుకు గురైన వారి పేర్లు మిస్ అయ్యాయని, వెంటనే గజిట్లో 600 మంది పేర్లు చేర్చాలని ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. సోమవారం శాసనమండలిలో స్పెషల్ మైనింగ్ కింద ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడత ముంపు గురైన 14 గ్రామాలలో అప్పట్లో అధికారులు జరిపిన సోషల్ ఎకనామిక్ సర్వేలో నివాసమున్న వారి పేర్లు కూడా చాలావరకు మిస్ అయ్యాయన్నారు. మిస్సయిన వారి అందరూ రెవెన్యూ అధికారులకు అర్జీల రూపంలో ఫిర్యాదులు చేశారని తెలిపారు. 14 గ్రామాలలో సుమారు 600 మంది ఎస్సీ, బిసి ఓసి, పేద వారున్నారన్నారు.వారందరినీ రెవెన్యూ అధికారులు గుర్తించి ప్రభుత్వానికి రిపోర్ట్ చేసిందని తెలిపారు. రెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇచ్చినా కూడా ఇప్పటికీ ఇంకా సమస్య పెండింగ్ లోనే ఉంది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెవెన్యూ అధికారులు ఇచ్చిన రిపోర్ట్ను పరిగణలోకి తీసుకొని, రెవెన్యూ అధికారులు ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం గెజిట్లో పేర్లను చేర్చాలని కోరారు. అలాగే వారందరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని వర్తింప చేయాలని ఆయన అన్నారు.

డ్రమ్ సీడర్‌తో వరి సాగు బాగు

విశాలాంధ్ర – బద్వేల్ : నియోజకవర్గంలోని గోపవరం మండలం మడకలవారిపల్లె లో వ్యవసాయ సహాయ సంచాలకులు నాగ రాజ ఆధ్వర్యంలో సత్తార్, కరీముల్లా పొలంలో డ్రంసీడర్ పద్ధతిలో వరి సాగు చేశారు. డైరెక్ట్ విత్తనాల ద్వారా సాగు చేస్తారు, నాటడానికి, కలుపుతీయడానికి కూలీలకర్చు లేకుండా 8–12 కేజీ ల విత్తనాలతో ఎకరా పొలం సాగు చేయవచ్చు, పెట్టుబడి తగ్గించు కోవడం, సాధారణ వరిసాగు కంటే దిగుబడి ఎక్కువ రావడం జరుగుతుంది అని రైతులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు విజయ్ కుమార్, ఓబయ్య, సుబ్బయ్య రైతులు పాలొగొన్నారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం, కడప వారి ఆధ్వర్యంలో సోమవారం మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్, కడప నగరంలోని 8,9,10 వ తరగతి విద్యార్థులకు "చదవడం చూడడం" అనే అంశం ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు "మత్తు పదార్థాలు సమాజంపై వాటి దుష్ప్రభావం" అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు కీర్తి కుమార్‌నమీర్ బాష పాల్గొని పోటీలను నిర్వహించి న్యాయ నిర్ణేత లుగా వ్యవహరించారు.సాయంత్రం 3.30 గంటలకు మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్, నగరంలోని 6,7 వ తరగతి విద్యార్థులకు "ఏదైనా మొక్క" అనే అంశంపై, "8,9,10 వ తరగతి విద్యార్థులకు "సేదతీరుతున్న జింక" అనే అంశం, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు "కోడిపిల్లలు" అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన చదలవాడ వెంకటేష్, ప్రొఫెసర్, ఫైన్ ఆర్ట్స్ విభాగము, యోగివేమన విశ్వవిద్యాలయం వారు పాల్గొని పోటీలకు హాజరైన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తదనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్ ముఖ్య అతిథి గా హాజరైన ప్రొఫెసర్ చదలవాడ వెంకటేష్ గారిని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్, డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, లైబ్రేరియన్లు బాబ్జి, సుబ్రహ్మణ్యం గ్రంథాలయ సంస్థ సిబ్బంది రాజ్ కుమార్, శ్రీనివాసాచార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలనుపరిష్కరించడానికి కృషి చేయాలి

విశాలాంధ్ర– అట్లూరు: అట్లూరు మండల తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు ఇస్తున్న అర్జీలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని అట్లూరు తాసిల్దార్ సుబ్బలక్ష్మమ్మ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి సంబంధిత వీఆర్వోలకు పంపారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదికలో తాసిల్దార్ అర్జీని సమగ్ర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలు పరిష్కరించలేని పక్షంలో అర్జీదారులు కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం కు వెళ్లి కలెక్టర్ కుఫిర్యాదు చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ విలియం రాజు, ఏవో రామకృష్ణయ్య, డిప్యూటీ తాసిల్దార్ శిరీష, ఆర్ ఐ వెంకటరమణ, వీఆర్వోలు నాని, దొరబాబు, దస్తగిరి, సుబ్బన్న, వెంకటసుబ్బమ్మ, వేణు, బండయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారిలోని గుంతలను పూడ్చాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి

విశాలాంధ్ర– సుండుపల్లె : రాయచోటి ఫింఛా రోడ్, ప్రధాన రహదారిలోని గుంతలను పూడ్చాలని జిల్లా సర్వోన్నతాధికారి చామకూరి శ్రీధర్ కు వినతిపత్రం ద్వారా విన్నవించుకున్నారు. అలాగే సుండుపల్లె టౌన్ మొదలైన ఎగువ గుల్లావాండ్లపల్లె ప్రధాన రహదారి ఆర్ అండ్ బి రోడ్డు పెద్దపెద్ద గుంతలను పడి బావులను తలపిస్తుండడంతో మురికి నీరుతో వాహనదారులు ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కరెంటు సబ్ స్టేషను వరకు అలాగే సుండుపల్లె కెనరా బ్యాంక్ వద్ద మొరుగునీరు రోడ్డుపై వచ్చి చెరువును తలపించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మండల కేంద్రానికి డ్రైనేజీ లేకపోవడంతో ఎదుర్కొంటున్నట్లు వివరించారు. దీనికి వెంటనే స్పందించి ఆర్ అండ్ బి ఎస్ ఈ పిలిచి మొదట తాత్కాలికంగా యుద్ద ప్రాతిపదికన గుంతలను పూడ్చి వాహనదారులకు, పాదచారుల కు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించినట్లు బిజెపి రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామా జగదీష్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లె మండల బిజెపి అధ్యక్షుడు నాగరాజు ప్రధాన కార్యదర్శులు నాగమామయ్య, వెంకట్రమణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుబ్బరాజు మరియు గోపాలరాజు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన : సుగవాసి

విశాలాంధ్ర– సిద్ధవటం : మండలంలోని మాధవరం,1,2,3, టిడిపి సభ్యత్వ నమోదులో సోమవారం నియోజకవర్గ ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో స్వచ్ఛందంగా ప్రతిఒక్కరూ పాల్గొంటున్నారన్నారు. కార్య కర్తలు కృషి పట్టుదల మరవలేని విషయమని కార్యకర్తల సంక్షేమ నిధి కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతూ ప్రజా సంక్షేమ పథకాలపై చెప్పిన వాగ్దానాలు అమలు చేస్తున్నారన్నారు. వైసిపి ప్రజా ప్రతినిధులు మా కార్యకర్తల జోలికొస్తే వదిలిపెట్టే సమస్య లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు, సామ శ్రీనివాసులు, బొడిచర్ల శ్రీనివాసులు, చిన్నం సుబ్బరాయుడు మునగపాటి రఘు, భీమిశెట్టి నాగరాజు, గురుమోహన్, చేపూరి ఆంజనేయులు, పుత్త రామచంద్రయ్య నాగముని రెడ్డి పార్ల శ్రీనివాసులు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి :సూర్యనారాయణ రెడ్డి



విశాలాంధ్ర –అట్లూరు: ప్రజా సమస్యలు పట్టని వైసీపీ శాసనసభ్యులు మూ కుమ్మడిగా రాజీనామాలు చేయాలని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే క్లాస్ వన్ కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. దేవాలయం లాంటి అసెంబ్లీకి వెళ్లకుండా ముఖం చాటేసి ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన వైసీపీ ఎమ్మెల్యేలు ప్రజలకు బహిరంగంగా క్షమాపణలు చెప్పి మూకుమ్మడిగా రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నెరవేర్చాలి

విశాలాంధ్ర-కొండాపురం: ఎన్డీఏ కూటమి ఎన్నికల హామీలో పేదలకు ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా సోమవారం సీపీఐ, ఏఐటీయూసీ, రైతుసంఘం ఆధ్వర్యంలో పేద ప్రజలతో కలిసి గ్రామ సచివాలయం ఎదుట అర్జీల స్వీకరణ చేపట్టారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులకు అర్జీలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టడంతో గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల స్థలం, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు స్థలం కేటాయించాలని పేద ప్రజలు ఎదురు చూస్తున్నారని వివరించారు. అదేవిధంగా ఇంటి నిర్మాణ ఖర్చులు అధికమవడంతో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నాలుగు లక్షలు కాకుండా అదనంగా మరొక లక్ష రూపాయలు మంజూరు చేసి ఐదు లక్షలు వాటికి తోడు ఇసుక, సిమెంట్, కడ్డీలు ఉచితంగా ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం మాదిరి కాకుండా రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, ఏఐటీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, పి.వెంకట రమణ, బహదూర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక సోమవారం సంధర్భంగా ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలో నడిబొడ్డున ఉన్నటువంటి శ్రీ అగస్త్యేశ్వర ఆలయంలో కార్తీక మాసం సంధర్భంగా మూడవ సోమవారం ఆలయంలో తెల్లవారుజాము నుండి స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, అమ్మ వారికి సహస్రనామ కుంకుమార్చనలు చాలా విశేశంగా జరిగాయి. అలాగే స్వామి వార్లకు విశేశ అలంకారములు జరిగాయి. స్వామి అమ్మవార్ల దర్శణం కొరకు వేలాది మంది భక్తులు వచ్చి దర్శణం చేసుకొని కార్తీక దీపారాధనలు చేసుకొని స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే వందలాది మంది భక్తులు ఆలయంలో కేదర నోములు నోచుకొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కే.రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు తెలిపారు.

కవులు, రచయితల సృష్టే గ్రంధాలయాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అనాదిగా కవులు, రచయితలు చేసిన సాహితీ సృస్టే గ్రంధాలయాలని విశ్రాంత ఉప విద్యాశాఖాధికారి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సంధర్భంగా సోమవారం రామేశ్వరం బాలబాలికల గ్రంధాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సంధర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాణ బాంఢాగారాలని వాటిని మేధావులు, కవులు, రచయితలు సమాజానికి అందించిన అపూర్వసంపద అన్నారు. పిల్లలు చిన్నతనం నుండే మహనీయుల జీవిత చరిత్రలు వైజ్ఞాణిక గ్రంధాలను చదివి ఉత్తమ భావితరాలుగా ఎదగాలని అన్నారు.గ్రంధాలయ వారోత్సవాలలో పాల్గొన్న కవులు జింకా సుబ్రమణ్యం, జి.వెంకటేషు, విశ్రాంత ఉపాధ్యాయులు రాజశేఖర్ రాజును ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో విశ్రాంత వైమానిక దళ ఇంజనీర్ వెంకటకొండయ్య, గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్, రవిబాబు, శ్రీనివాసుల రెడ్డి, విధ్యార్ధిని, విధ్యార్ధులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా మునగాల తేజ యశస్వి గుప్తా ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సోమిశెట్టి లీలా సురేష్ సంబరాలు డిస్టిక్ కాన్ఫరెన్స్ వైభవంగా నిర్వహించారు.ఈ సమావేశంలో సభాధ్యక్షులు జిల్లా గవర్నర్ సురేష్,ఐఇసి మెంబర్స్,వైస్ గవర్నర్స్,క్యాబినెట్ మెంబర్స్,రీజియన్ చైర్పర్సన్స్, జోన్ చైర్పర్సన్స్,డిస్టిక్ ఆఫీసర్స్జిల్లాలోని అన్ని క్లబ్బుల అధ్యక్షులు,కార్యదర్శులు, కోశాధికారులు,వాసవియన్స్ మరియు వందలాది ఇతర సభ్యుల ఆధ్వర్యంలో విచ్చేసిన వాసవియన్స్ హర్షద్వానాల మధ్య ప్రమాణ స్వీకారం చేయించారు.2025 గవర్నర్ తేజ మాట్లాడుతూ క్యాబినెట్ ని అనౌన్స్ చేసి సభకు పరిచయం చేస్తూ తిరుపతిలో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి నడయాడిన ప్రదేశంలో ఆర్యవైశ్య నాయకులు ప్రమాణస్వీకారం చేసి సమాజ సేవ చేయుటకు సిద్ధంగా ఉండాలని2025 లో 25 ముఖ్య కార్యక్రమాలతో డిస్టిక్ వి211ఏ కి వైభవం తీసుకొస్తానని,2025 వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎలెక్ట్ అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకల రామకృష్ణ సారథ్యంలో డిస్టిక్ వీ211 ఏ సర్వతోముఖాభివృద్ధి కోసం కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ముందుకు తీసుకెళ్తానని సభాముఖంగా తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ హెచ్ ఎస్ నాగభూషణ అంతర్జాతీయ కార్యదర్శి,అబ్జర్వర్ శ్రీనివాసులు ఐఇసి ఆఫీసర్,డిస్టిక్ ఎలక్షన్ ఆఫీసర్ వెలవలూరి వెంకటేష్ బాబు కమిటీ సభ్యులుఇసా నాగలక్ష్మి,సోమిశెట్టి సురేష్ బాబు జిల్లాలో ఏకగ్రీవ నామినేషన్ ద్వారా ఎన్నికైనట్టు తెలియజేశారు,ఫాస్ట్ గవర్నర్ ముల్లంగి విజయ్ కుమార్,మువ్వల నరసింహులు శెట్టి,ఆర్యవైశ్య సంఘ నాయకులు,జిల్లా నాయకులు,క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, వాసవియన్స్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీని నెరవేర్చాలి-సీపీఐ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చాలని సీపీఐ ఆధ్వర్యంలో ప్రజలచే అర్జీలు సమర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూట మి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెస్తే గత ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇచ్చిన పెంటు జాగాను రెండు సెంట్లుగా మార్చి పట్టణ వాసులకు, గ్రామాల వారికి మూడు సెంట్లు ఇస్తానని అలాగే నిర్మాణ ఖర్చులకు లక్ష 80వేలు సరిపోవని తమ అధికారంలోకి వస్తూనే నాలుగు లక్షల రూపాయలు చెల్లిస్తామని హామి ఇచ్చి గద్దెనెక్కి ఆరు మాసాలవుతున్న ఆ వైపుగా ఎటువంటి చర్యలు చేపట్టకపోవడాన్ని బారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నిరసిస్తూ నేటి నుంచి అర్హులైన లబ్దిదారుల నుంచి అర్జీలను రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయాల్లోనూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలు చేపట్టి పది రోజులు కార్యక్రమంగా తీసుకున్నామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య, ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడులు తెలిపారు. అందులో భాగంగా సోమవారం నాడు పట్టణంలోని కొన్ని ప్రాంతాల ప్రజానీకంచే అర్జీలను తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి వారికి అందజేశారు. అసెంబ్లీ సమావేశాలలో ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు మేరకు వాటిపై చర్చలు జరపకుండ వ్యక్తిగత స్తుతులతో కాలయాపన చేయడం సరైనది కాదని కూటమి ప్రభుత్వానికి వారు సూచించారు. పట్టణ ప్రాంత పేదలకు రెండు సెంట్లు ఇంటి జాగా గ్రామీణ ప్రాంతాల వారికి మూడు సెంట్లు ఇంటి జాగా ఇచ్చి నిర్మాణ ఖర్చులకు సీఎం చంద్రబాబు ప్రకటించిన నాలుగు లక్షలు కాకుండా ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సమితి సభ్యులు వై.హరి, ప్రమీల, సుజాత, యేసోబు, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి పీటర్, సహాయ కార్యదర్శి నాని, తౌఫిక్ మరియు లబ్దిదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

గ్రంధాలయంలో కవి సమ్మేళనం కార్యక్రమం

విశాలాంధ్ర- పీలేరు : 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల లో భాగంగా ద్వితీయ శ్రేణి శాఖా గ్రంథాలయం, పీలేరు నందు కవి సమ్మేళనం కార్యక్రమము ఘనంగా నిర్వహించడం జరిగినదని పీలేరు గ్రంథాలయఅధికారి అమరనాథ్ తెలిపారు.ముఖ్య అతిధిలుగా జడ్పీ మెయిన్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సురేంద్ర రెడ్డి అధ్యక్షతన నిర్వహించడమైనది. గ్రంథాలయ ఉపయోగల గిరించి, వాటి విశిష్టత గురించి గ్రంథాలయ ముఖ్య ఉద్దేశం గురించి, వాటిని మనం ఏవిధంగా ఉపయోగించుకోవాలి .అనే అంశం మీద పూర్తిగా వివరించి విశిధికరించి పద్యాలతో పాటలతో వివరించడం జరిగినది.ఈ సందర్భంగా పిల్లలందరూ సభ్యత్వం తీసుకోవాలిని సూచిస్తూ పిల్లలను ఉత్తేజ పరచపరిచారు.కవి సమ్మేళనంలో భాగంగా కవులు మురళీధర్ రాజు, సరస్వతి శ్రీరాములు రాజు, భాస్కర్ నరసింహులు, షేక్ షాహిద్,,సరస్వతి శ్రీరాములు రాజు, భాస్కర్ గ్రంథాలయమునందు సభ్యత్వం. జరిగినది.ఈ కార్యక్రమంలో గ్రంథయాధికారి అమరనాథ్, బీడీసీ మంజుల పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ 49వరాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

కరపత్రాలు విడుదలలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోటేశ్వరరావు

విశాలాంధ్ర- పీలేరు : అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు విజయనగరంలో నవంబర్ 27 నుంచి 30వ తేదీ వరకు జరుగుతున్న తరుణంలో పీలేరు పట్టణంలో ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ పాలకులను ఈ దేశం నుంచి తరిమి కొట్టాలని లక్ష్యంతో, స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలకు విజయనగరం వేదిక కానుందని తెలిపారు. విద్య ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కాషాయకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. యువగలం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చినటువంటి హామీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ నాగార్జున రెడ్డి,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి వినోద్ ,ఏఐఎస్ఎఫ్ నాయకులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై కమిషనర్‌కు వినతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులో మున్సిపల్ స్థలాలు ఆక్రమణకు గురైన వివరాలను ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్ మాదిగ మున్సిపల్ కమీషనర్ మల్లికార్జునను కలిసి వినతిపత్రం అందజేశారు. జూటూరు కళాక్షేత్రం ప్రక్కన(ఇస్కాన్ టెంపుల్) పెద్దమ్మ గుడి 14సంవత్సరముల క్రితం తాను కట్టడం జరిగిందని అక్కడ గుడి అవసరాల నిమిత్తం వంటగది, భోజనశాల, అమ్మవారి నగలు, బీరువా, చీరలు, మరికొన్ని వస్తువులు భద్రపరచిన గది నిర్మించామని, అయితే మీరు మున్సిపల్ స్థలం అని 13వ తేదిన తెల్లవారుజామున బుల్డోజర్ తీసుకొని తొలగించారని తెలిపారు. సుమారు 4లక్షల రూపాయలు నష్టం చేశారని ఆరోపించారు. వాటిన్నింటిపైన మీరు నోటీసులు ఇచ్చి చట్టప్రకారం చేయాలని కోరారు. చేయలేని పక్షంలో తాను దళితుడిని కాబట్టి హిందూ దేవాలయాలు కట్టించి సేవ చేసే అర్హత లేదని మీ యొక్క అభిప్రాయంగా బావించి న్యాయస్థానాన్ని మరియు దళితుల సంరక్షణ కొరకు ఎస్సీ ఎస్సీ కమీషన్ వారికి ఫిర్యాదు చేస్తామని అన్నారు.

అక్కినేని సుమంత్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రముఖ సినీ నటుడు, అక్కినేని కుటుంబ కథానాయకుడు సుమంత్‌ను కడప జిల్లా అక్కినేని అభిమాన సంఘం నల్లం రవి శంకర్ ఘనంగా సన్మానించారు. హీరో సుమంత్ నటిస్తున్న నూతన చిత్రం 'మహేంద్ర గిరిలో వారిహి' సినిమా షూటింగ్ గండికోట పరిసరాల్లో నిర్వహించారు. ఈ సంధర్భంగా హీరో సుమంత్‌ను రవిశంకర్ మర్యాదపూర్వకంగా కలిసి అక్కినేని అభిమానులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఖలీల్, మనోహర్, సుదర్శన్, సాయి పాల్గొన్నారు.

పేదలకు ఇంటి స్థలాలు, సాగు భూములు ఇవ్వాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గం లోని అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు సాగు భూములు మంజూరు చేసి ఆదుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య,రైతు సంఘం నియోజకవర్గ నాయకులు టి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట శాఖ పిలుపు మేరకు సోమవారం సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం అద్వర్యంలో గ్రామ సచివాల యాలలో అధికారులకు ఆర్జీలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ మం డల కార్యదర్శులు డి రాజశేఖర్,జి తేజ్ కుమార్ (రైల్వేకోడూరు), ఆర్ సెల్వం కుమార్ (పుల్లంపేట), జి ఆదినారాయణ (పెనగలూరు), సి నాగమ్మ (ఓబులవారిపల్లి) తదితరులు పాల్గొని ఆర్జీలు అందజేశారు.

బీచ్ వాలీబాల్ జిల్లా జట్టు ఎంపిక

విశాలాంధ్ర- నందలూరు : బీచ్ వాలీ బాల్ అండర్ 19 బాలురు, బాలికల జట్టును నాగిరెడ్డి పల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని చెయ్యేరు ఒడ్డు న ఎంపిక చేసినట్లు అండర్ 19 జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ శారద తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ ఈ ఎంపికలలో 30 మంది క్రీడాకారులు పాల్గొన్నారు అని అన్నారు. బాల, బాలికలలో ఇద్దరు క్రీడాకారులు మెయిన్ టీం నకు ఎంపిక చేయడం జరిగింది అన్నారు. స్టాండ్ బై లగా రెండు టీం లకు నలుగురిని సెలెక్ట్ చేయడం జరిగింది అని అన్నారు. ఎంపిక అయిన క్రీడాకారులు ఈనెల 23, 24వ తేదీలలో బాపట్లలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. బీచ్ వాలీబాల్ పోటీలకు టంగుటూరు ఫిజికల్ డైరెక్టర్ గణేష్ బాబు సెలెక్టర్ గా వ్యవహరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఈ టి జగన్, ఫిజికల్ డైరెక్టర్లు, కోచులు పాల్గొన్నారని తెలిపారు.

29న టౌన్ బ్యాంక్ ఎన్నికలు

ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన ఎన్నికల అధికారి

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె కో- ఆపరేటివ్ టౌన్ నందు ఈ నెల 29 న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు టౌన్ బ్యాంక్ ఎన్నికల అధికారి బి. దుర్గమ్మ తెలిపారు. సోమవారం స్థానిక సిటియం రోడ్డు లోని టౌన్ బ్యాంక్ ప్రధాన కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో పాల్గొనే వారు షెడ్యూల్ కులం, షెడ్యూలు తెగలు వారు రూ 200,వెనుకబడిన తరగతుల వారు రూ.400, ఇతరులు రూ.1000 నామినేషన్ ఫీజు చెల్లించాలన్నారు. ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించు కునేందుకు ఏ క్లాసు సభ్యులు బ్యాంక్ నందు ఐడెంటిటీ కార్డులు పొందాలన్నారు. 22 న నామినేషన్లు స్వీకరణ, 23 న నామినేషన్లు పరిశీలన, 24 న నామినేషన్ల ఉపసంహారణ, అనంతరం సాయంత్రం5 గంటల తర్వాత అభ్యర్థుల తుది జాబితా ఎన్నికల గుర్తుల కేటాయింపు ఈ కార్యక్రమం అంతా బ్యాంక్ ప్రధాన కార్యాల యం ఐన ఇక్కడే నిర్వహిస్తా మన్నారు.అభ్యర్థుల ఎంపిక 12 మంది మాత్రమే మిగిలితే ఏకగ్రీ వంగా ఎన్నికైనట్లు ప్రకటించడం జరుగుతుందని లేని పక్షంలో ఎన్నికలు29 న శుక్రవారం ఉద యం7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బెంగళూరు రోడ్(సొసైటీ కాలనీ క్రాస్) లోని నెహ్రూ పురపాలక ఉన్నత పాఠశాల నందు 12 మంది సభ్యుల ఎంపిక కు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎన్నికల అనంతరం అదే రోజు ఓట్ల లెక్కింపు చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. అనంతరం సి ఈ ఓ పి.వి.ప్రసాద్ మాట్లాడుతూ గుర్తింపు కార్డులులేని ఎ-క్లాసు మెంబర్ల వెంటనే 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు బ్యాంక్ నందు సమర్పించి గుర్తింపు కార్డు పొందాలని తెలిపారు.

20నుండి హమాలీ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర-కడప రూరల్ : పౌర సరఫరాలశాఖ పరిధిలోని స్టాకు పాయింట్లు పనిచేస్తున్న హమాలీల కూలి రేట్ల పెంపు, ప్రతినెలా మొదటి వారంలోనే కూలీ డబ్బులు చెల్లించాలని కోరుతూ నవంబర్ 20 తర్వాత మెరుపు సమ్మె నిర్వహించ తలపెట్టినామని సోమవారం కడపలోని పౌర సరఫరాలశాఖ ప్రధాన కార్యాలయం వద్ద ఏపీ సివిల్ సప్లయ్ హమాలీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి జిల్లా మేనేజర్ అర్జున్ రావు గారికి కలిసి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ పరిధి లోని స్టాకు పాయింట్లు పనిచేస్తున్న హమాలీలకు జనవరి నుంచి కూలి రేట్లు పెంచి అమలు చేయాల్సి ఉండగా,గత ప్రభుత్వం కూలి రేట్లు పెంచకుండా కాలయాపన చేసిందని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కూడా తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. హమాలీల మెరుపు సమ్మె సంద ర్భంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రజలకు అందించే నిత్యవసర సరుకులు ఆటంకానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కూలి రేట్లు పెంచి 1.1.2024 నుంచి ఎరియర్స్ చెల్లింపుతో జీవో విడుదల చేయాలని,4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి.బాదుల్లా ,నగర సెక్రటరీ యు.మద్దిలేటి సివిల్ సప్లయ్ హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బాల గురువయ్య మురారి మేస్త్రీలు శ్రీరాములు, రామాంజనేయులు, వెంకటరమణ, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భక్త కనకదాస చూపిన బాటలో నడుద్దాం : కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: భక్త కనక దాస చూపిన బాటలో నడుద్దామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం భక్త కనకదాస జయంతి సందర్భంగా రాయచోటి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్త కనకదాస, సామాన్యులకు అర్థమయ్యే విధంగా కన్నడ భాషలో రచనలు, కీర్తనలు రాసి కృష్ణుడి భక్తుడయ్యారన్నారు. ఆయన తన రచనల ద్వారా సమ సమాజ నిర్మాణానికి దోహదం చేశారన్నారు. ఆయన చూపిన బాటలో మనమం దరం నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సందప్ప, కురుబ సంఘ నాయకులు బండి రెడ్డప్ప, శివ, న్యాయవాది ఈశ్వరయ్య, పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి: అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికా రులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్వో కె.మధుసూదన్‌రావు, ఎస్డిసి రామసుబ్బయ్య, ఆర్డీవో శ్రీనివాస్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

ప్రజారోగ్యం అస్తవ్యస్తం !

- పారిశుధ్యం అధ్వాన్నం- ఎక్కడి మురుగు అక్కడే

- చోద్యం చూస్తున్న మున్సిపల్ యంత్రాంగం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పట్టణంలో పారిశుధ్య సమస్యలు పెరుగుతున్నా పరిష్కారం చూపడంలో పుర అధికారులు విఫలం అవుతున్నారు. ఏటా రూ.లక్షలు ఖర్చు చేస్తున్నా వీధుల్లో పరిశుభ్రతా చర్యలు కొనసాగడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. పట్టణంలో 20 కౌన్సిల్ వార్డులు ఉన్నాయి. చెత్తను సేకరించేందుకు ఆటోలు, ట్రాక్టర్లతో పాటు ఇతర అవసరాల కోసం స్వీపర్, డంపర్, జేసీబీ వాహనాలున్నాయి. చెత్త సేకరణకు పారిశుధ్య సిబ్బంది ఉన్నారు. కేవలం ప్రధాన రహదారులు, అబివృద్ధి చెందిన కాలనీల్లో మాత్రమే పారిశుధ్య నిర్వహణ సజావుగా కొనసాగుతోంది. శివారు కాలనీలు, ఇరుకైన వీధులున్న ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యలు ఏటేటా అధికమవుతున్నాయి. ప్రకాశ్‌నగర్, వీరమ్మ కాలనీ, సుందరయ్యనగర్, రాణివనం, శాంతినగర్, ఎర్రబ్బచేలు, వలసపల్లె రస్తా ఏరియా, క్రాంతినగర్, శ్రీరాములుపేట, రామాంజనేయపురం, వడ్డెరకాలనీ, ముద్దనూరురోడ్డు శివారు ప్రాంతాల్లో పారిశుద్యం పనులు అధ్వాన్నంగా ఉన్నాయన్న విమర్శలతో పాటు చెత్తను సక్రమంగా సేకరించడం లేదన్న ఆరోప ణలు ఉన్నాయి. ప్రతిరోజు ఉదయం పారిశుద్య పనుల సమయంలో పురపాలి క అధికారులు ఫోటోలకు దిగడం మిన హా పర్యవేక్షణ కొరవడిం దన్న వాదన బలంగా ఉంది. పారిశుధ్య నిర్వహణలో అధికారులు, సిబ్బంది తరచూ వాహనాల మరమ్మత్తు సాకుగా చూపుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓవైపు వాహనాల మరమ్మత్తుల పేరి ట ఏటా రూ.లక్షలు వెచ్చిస్తున్నారు. ఈ వ్యవహారంలో కొంత మొత్తం దుర్వినియోగం అవుతోందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

పొంచి ఉన్న వ్యాధులు: ప్రస్తుతం సీజనల్ వ్యాధులు పెరిగే తరుణం. దోమల ఫాగింగ్ అటకెక్కింది. పట్టణంలో దోమలు విపరీతంగా పెరిగాయి. పరిసరాల పరిశుభ్రతపై అధికారులు వార్డుల్లో ఎలాంటి అవగాహన చర్యలు చేపట్టడం లేదు. డెంగ్యూ, టైఫాయిడ్ మలేరియా వంటి విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ఓ వైపు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సూచిస్తున్నారు. నవ్విపోదురుగాక నాకేటి సిగ్గన్న తరహాలో ఇక్కడి పురపాలిక యంత్రాంగం వ్యవహరిస్తుండడం ఎర్రగుంట్ల పట్టణప్రజలు చేసుకున్న ఖర్మ కాబోలు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా లీలాకృష్ణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలికకు చెందిన లీలాకృష్ణ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. కడపలో ముగిసిన ఏఐఎస్ఎఫ్ 20వ మహాసభల వేదికగా లీలాకృష్ణ నియామకం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరాటాలు చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

కడపజిల్లా కడప సిటీ, కమలాపురం, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, బి.కోడూరు, పులివెందుల రూరల్, లింగాల, జమ్మల మడుగు రూరల్, దువ్వూరు, సింహాద్రిపురం.

అన్నమయ్యజిల్లా రాయచోటి రూరల్, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేలు, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటీయం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9985589444